# హింసను ప్రేరేపిస్తున్న రేవంత్

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

- ఆ భాష అభ్యంతరకరం, శాంతిభద్రతలకు విఘాతం
- పీసీసీ అధ్యక్షుడిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్‌ను తొలగించాలి
- బీఆర్ఎస్‌పై కొన్ని యూట్యూబ్ చానళ్ల దుష్ప్రచారం
- ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ లీగల్ సెల్ ఫిర్యాదు



హింసను ప్రేరేపించేవిధంగా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సోమ భరత్‌కుమార్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడుతున్నారని, ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు, స్టార్ క్యాంపెయినర్‌గా తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేసింది. కాంగ్రెస్ చట్టాన్ని ఉల్లంఘించి సామాజిక మాధ్యమాల అసత్యాలను ద్వారా ప్రచారం చేస్తున్నదని ఆరోపించింది. ఈ మేరకు బీఆర్‌కేఆర్ భవన్‌లో సోమవారం ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, పార్టీ లీగల్ సెల్ నాయకులు రవికుమార్, లలితారెడ్డి, వేణుగోపాల్‌రావు, మధుసూదన్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో భరత్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నదని, చట్టాన్ని, ఎన్నికల సంఘాన్ని కూడా బేఖాతరు చేస్తున్నదని ఆరోపించారు.

### తెర వెనుక సునీల్ కనుగోలు

కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి అనుమతులు లేకుండా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని, దొంగ చానళ్ల ముసుగులో కొందరు బీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని భరత్‌కుమార్ చెప్పారు. ఇలాంటివి 28 యూట్యూబ్ చానళ్ల వివరాలను ఈసీకి ఇచ్చామని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, ఉద్దేశ పూర్వకంగా, బీఆర్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ తెరవెనుక ఉండే సునీల్ కనుగోలు లాంటి వ్యక్తులు ఇటువంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడుతున్నారని, సునీల్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. క్యూ న్యూస్ చానల్ కాంగ్రెస్‌కు నేరుగా ప్రచారం చేస్తున్నదని, దానిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. స్టడీఐక్యూ, ఐఏఎస్ యూట్యూబ్ చానల్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అసత్యాలు ప్రచారం చేస్తున్నదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి ఆధారాలు లేకుండా, ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఈ కథనాన్ని తొలగించాలని, ఆ కథనానికి అయిన వ్యయాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖర్చులో చేర్చాలని కోరారు.

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు

రేవంత్‌రెడ్డిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎన్నికల సంఘం ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని సోమ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, తెలంగాణ సంస్కృతిని అవమానపరిచే భాష మాట్లాడుతున్నారని చెప్పారు. ఎన్నికలంటే హింసను రెచ్చగొట్టడమేనా? తొమ్మిదిన్నరేండ్లలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా? అని భరత్‌కుమార్ ప్రశ్నించారు. రేవంత్ వాడుతున్న భాష అభ్యంతరకరంగా ఉన్నదని, ఆయన మాటలకు కాంగ్రెస్ కార్యకర్తలు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈసీని గతంలోనే కోరామని గుర్తుచేశారు. కాంగ్రెస్ హింసను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ఆయన స్పష్టం చేశారు. సీఈవో వికాస్‌రాజ్‌కు అన్ని విషయాలు వివరంగా చెప్పామని, వెంటనే చర్యలు తీసుకోపోతే వ్యవస్థ అరాచక శక్తుల చేతుల్లోకి పోతుందని కూడా విన్నవించామని తెలిపారు. నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.

## ప్రత్యూష్ కమిటీ సిఫార్సుల మేరకే విచారణ

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): ఏపీ రాష్ట్ర విభజన సందర్భంగా ఆలిండియా సర్వీస్ (ఏఐఎస్) అధికారుల కేటాయింపునకు ఏర్పాటుచేసిన ప్రత్యూష్ సిన్హా అడ్వైజరీ కమిటీ మార్గదర్శకాల మేరకే విచారణ జరుపుతామని హైకోర్టు స్పష్టం చేసింది. మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ క్యాడర్ వివాదంపై జనవరిలో చీఫ్ జస్టిస్ బెంచ్ తీర్పు వెలువరించింది. తమ పిటిషన్లను విడిగా విచారణ జరపాలని డీజీపీ అంజనీకుమార్ సహా ఇతర అధికారులు కోరడంతో విచారణను మరో బెంచ్‌కు బదిలీ చేశారు.

## ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) కోర్సుల్లో రెండోవిడత ప్రవేశాలకు ఈ నెల 22న నిర్వహించే పరీక్షకు ఆలోపు దరఖాస్తులివ్వాలని ఓ యూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ పాండురంగారెడి తెలిపారు. వివరాలకు www.ouadmissions.com వెబ్‌సైట్ సంప్రదించాలన్నారు.





జస్టిస్ చిల్లకూరు సుమలత, జస్టిస్ ముమ్మినేని సుధీర్ కుమార్ దంపతులను సన్మానిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే

# ఇద్దరు జడ్జీలకు హైకోర్టు వీడ్కోలు

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): బదిలీపై ఇతర రాష్ట్ర హైకోర్టులకు వెళ్తున్న జస్టిస్ చిల్లకూరు సుమలత, జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్‌కు హైకోర్టు సోమవారం వీడ్కోలు చెప్పింది. మొదటి కోర్టు హాల్లో చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన జరిగిన సమావేశం బదిలీపై వెళ్తున్న జడ్జీల సేవలను కొనియాడింది. హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ (హెచ్ సీఏఏ) ఇద్దరు న్యాయమూర్తులను సన్మానించింది. ఈ సందర్భంగా జస్టిస్ సుమలత మాట్లాడుతూ.. తాను ఎక్కడికి వెళ్లినా తెలంగాణ ప్రతిభను చాటాలే విధులు నిర్వహిస్తానని అన్నారు. బార్, బెంచ్ ఒకే నాణేనికి ఇరువైపులా ఉంటాయని జస్టిస్ సుధీర్‌కుమార్ అన్నారు. జస్టిస్ సుమలత కర్ణాటక హైకోర్టుకు, జస్టిస్ సుధీర్‌కుమార్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.

# ‘ఆమ్వే’ కేసులో ఈడీ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు

- పరిగణనలోకి తీసుకొన్న స్పెషల్ కోర్టు

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): గొలుసు కట్టు మోసాల్లో సంచలనం సృష్టించిన ‘ఆమ్వే’ ఇండియా ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈడీ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేసింది. హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి/స్పెషల్ కోర్టు సోమవారం ఆ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొన్నది. ఆమ్వేతోపాటు ఆ సంస్థ డైరెక్టర్లపై పలు సెక్షన్ల కింద పోలీసులు నమోదు చేసిన వివి ధ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు ప్రా రంభించారు. వస్తువుల విక్రయం ముసుగులో చట్టవిరుద్ధమైన మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ని ప్రోత్సహించి దాదాపు రూ.4 వేల కోట్ల మోసానికి తెగబడినట్టు ఆమ్వేపై అభియోగాలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఆమ్వే సంస్థ కు చెందిన రూ.757.77 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేశారు. 2020-21లో ఆ సంస్థ తమ పెట్టుబడిదారులు, మాతృ సంస్థలకు డివిడెండ్, రాయల్టీ రూపాల్లో రూ.2,859.10 కోట్లు చెల్లించింది. అయితే, 2002-03 నుంచి 2021-22 వరకు వ్యాపార కార్యకలాపాల ద్వారా ఆమ్వే రూ. 27,562 కోట్లు ఆర్జించినట్టు ఈడీ గతంలో పేర్కొన్నది. 2002-20లో ఆ సంస్థ భారత్, యూఎస్ఏలోని తమ పంపిణీదారులు, సభ్యులకు రూ.7,588 కోట్ల కమీషన్ చెల్లించినట్టు గుర్తించినట్టు వెల్లడించింది. కేసును విచారిస్తున్నామని ఈడీ తెలిపింది.

# ఏసీబీ వలలో అవినీతి జలగలు

- లంచం తీసుకొంటూ పట్టుబడిన కమిషనర్, స్కూల్ ప్రిన్సిపాల్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్20/జనగామ చౌరస్తా: రాష్ట్రంలోని వేర్వేరు చోట్ల సోమవారం లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ పరిధిలోని బాలానగర్ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ ఎస్ అరుణ.. కార్పెంటర్ వద్ద రూ.25 వేలు లంచం తీసుకుని అడ్డంగా దొరికిపోయారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన కార్పెంటర్ బీ వెంకటాచారి స్కూళ్లల్లో రూ.1,28, 593 విలువైన ఫర్నిచర్ వర్క్ చేశాడు. రూ.75 వేలకు సంబంధించిన రెండు చెక్కులు రిలీజ్ చేసిన ప్రిన్సిపాల్ అరుణ పెండింగ్‌లో ఉన్న రూ.53,592 చెక్కు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేశారు. రూ.25 వేలను లంచంగా బ్యాంక్ ఎకౌంట్‌కు బదిలీ చేయాలని సూచించారు. ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు అదే బ్యాంకుకు నగదు బదిలీ చేశారు. దీని ఆధారంగా ఏసీబీ అధికారులు అరుణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆమెకు సోమవారం నోటీసులు జారీ చేశారు. జనగామ మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత రూ.40 వేలు లంచంగా తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. లింగాల ఘనపురానికి చెందిన చెట్టిపల్లి రాజు జనగామలో నిర్మించిన భవనానికి మున్సిపాలిటీకి మార్ట్‌గేజ్ చేసిన 10 శాతం స్థలాన్ని రిలీజ్ చేయడానికి కమిషనర్ లంచం డిమాండ్ చేశారు. ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు ఆమె చెప్పిన మేరకు రూ.40 వేల నగదును ఆమె కారు డ్రైవర్ నవీన్‌కు ఇస్తుండగా, ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలోని అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారించి కమిషనర్ రజితతోపాటు నవీన్‌పై కేసు నమోదు చేసి మంగళవారం హైదరాబాద్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెడతామని ఏసీబీ వెల్లడించారు.



జనగామ మున్సిపల్ కమిషనర్ రజితను విచారిస్తున్న ఏసీబీ అధికారులు

# కెనరా బ్యాంక్ నూతన సేవలు



సత్యనారాయణరాజు

హైదరాబాద్, నవంబర్ 20:ప్రభుత్వరంగ సంస్థ కెనరా బ్యాంక్ 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలు నూతన సేవలను ప్రారంభించింది. కార్పొరేట్ ఏఐ1, వాట్సప్ బ్యాంకింగ్ చానెల్, కెనరా యూపీఐ 123 పే సేవలను బ్యాంక్ ఎండీ, సీఈవో కే సత్యనారాయణరాజు ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కూడా హాజరయ్యారు. వీటి వివరాలు..

**కార్పొరేట్ ఏఐ1:** కార్పొరేట్ కస్టమర్లను దృష్టిలో పెట్టుకొని విడుదల చేసిన ఈ నూతన సేవలు కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాం కింగ్, కెనరా ఏఐ1 కార్పొరేట్ యాప్ ద్వారా లావాదేవీలు జరుపు కోవచ్చును.

**వాట్సప్ బ్యాంకింగ్ సేవలు:** ఖాతాల్లో ఎంత డబ్బు ఉన్నది, మినీ స్టేట్‌మెంట్‌ను వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చును. ఇందుకోసం 9076030001కి హాయ్/హాల్లో అని మెసేజ్ చేస్తే సరిపోతుంది.

**కెనరా యూపీఐ 123 పే:** ఫీచర్ ఫోన్ కస్టమర్ల కోసం ఐవీఆర్ ఆధార యూపీఐ సేవలు ప్రారంభించింది. ఖాతాదారుడికి సంబంధించిన ఏ బ్యాంక్ ఖాతా సమాచారం 10 దేశీయ భాషల్లో పొందవచ్చును.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కేసు!

ఢిల్లీ, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ): కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్ కుంగిపోవడంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ నిరంజన్ ఈ పిటిషన్ నమోదైంది. మంగళవారం విచారణ జరుగనున్నది.


**దక్షిణ మధ్య రైల్వే**

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)**

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున Dy. CEE/GS/SC, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01: **NIT No.:** CE29GSUTRD11 2023-24 పని పేరు: టెండరు నం. CE29 GSUTRD112023-24, తేది: 17.11.2023. 1 SC డివిజన్‌లో PDPL-KYOP స్టేషన్ల మధ్య Km. 292/24-26 వద్ద LC నం. 39 స్థానంలో ROB ప్రతిపాదిత నిర్మాణం దృష్ట్యా TRD పోర్షన్ పని. **టెండరు వ్యయ:** రూ. 3470079.44/- **పూర్తిచేయు కాలం:** 120 రోజులు. **ముగింపు తేది:** 11.12.2023న 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) బయానా ధరను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4)GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/గతి శక్తి/ సికింద్రాబాద్

A1745

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం**

పరిపాలనా కార్యాలయం : ములుగు గ్రా&మం, సిద్దిపేట జిల్లా.

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నం. 15/SKLTSHU/DH/2023-24, Dt: 20-11-2023**

**పని పేరు:** SKLTSHU వద్ద లేబోరేటరీ ఎక్విప్‌మెంట్ల సేకరణ మరియు స్థాపన. ఆన్‌లైన్‌లో చెల్లించాల్సిన బయానా: టెండరింగ్ సమయంలో కోట్ చేసిన ఐటమ్ రేట్లలో 2.50%. పిలుపు రకం: 1వ పిలుపు. పూర్తి చేయు కాలము: 2 నెలలు. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది & సమయం: 21-11-2023, సా. 5.00 గం. ప్రీ బిడ్ సమావేశం: 24-11-2023, ఉ. 11.00 గం. బిడ్ డౌన్‌లోడింగ్ ఆఖరి తేది: & సమయం: 05-12-2023, మ. 2.00 గం. బిడ్ల దాఖలుకు ఆఖరి తేది & సమయం: 05-12-2023, సా. 5.00 గం. సాంకేతిక బిడ్ తెరచు తేది: 06-12-2023, ఉ. 11.00 గం. ధర బిడ్ తెరచు తేది: 07-12-2023, ఉ.11.00 గం. సంప్రదించు అధికారి, సంప్రదించు వివరాలు: డా. డి. విజయ, DSA & ఆఫీసర్ ఇన్‌చార్జ్, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెల్, ములుగు. 8328601738. తదుపరి వివరాలకు దర్శించండి. https://tender.telangana.gov.in

సం/- **రిజిస్ట్రార్**

DIPR RO.No. 8343-PP/CL/ADVT/1/2023-24, Dt: 20-11-2023

తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి**

చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) కార్యాలయం, ట్రాన్స్‌మిషన్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-04, T.S.

**సీల్డ్ కొటేషన్లు కోరుట కొరకు అభ్యర్థన**

Sealed Quotations.01/HMWSSB/CGM (E)/TC/Liquid Chlorine/2023-24 Dated : 20.11.2023

''సెంట్రల్ క్లోరినేషన్ సెల్, QAT వింగ్, A.F. బెడ్స్, HMWSSB పరిధిలో 12 నెలల కాలవ్యవధి కొరకు HMWSSB పరిధిలో ORRలో మరియు వరకు త్రాగునీటి వనరులు అన్నింటి యొక్క WTPలు, MBRలు, డిస్ట్రిబ్యూషన్ రిజర్వాయర్లు, సర్వీస్ రిజర్వాయర్లు మరియు వివిధ గమ్యస్థానాలకు IS-646/1986 ప్రకారం 1000 Kg. సామర్థ్యంగల సిలిండర్లలో సుమారు 3400 MT మరియు 100 Kg. సామర్థ్యంగల సిలిండర్లలో 200 MT వార్షిక అవసరం కొరకు లిక్విడ్ క్లోరిన్ తయారీ, సరఫరా మరియు బట్వాడా'' కొరకు ప్రతిపాదనలు రూపొందించుటకు తయారీదారులతో MOU కలిగిన అర్హతగల తయారీదారులు/అధీకృత డీలర్ల నుండి HMWSSB సీల్డ్ కొటేషన్లు కోరుతోంది.

సీల్డ్ కొటేషన్లు **29 నవంబర్, 2023**న సా॥ 5.00 గంటలలోగా దిగువ చిరునామాకు తప్పనిసరిగా అందజేయబడాలి. ఇతర వివరాలను ఉ॥ 10.30 గం. నుండి సా॥ 05.00 గం. మధ్య మా కార్యాలయం వద్ద పొందవచ్చును.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), ట్రాన్స్‌మిషన్ సర్కిల్, 2వ అంతస్తు, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, HMWSSB, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా.

CGM(E), ట్రాన్స్‌మిషన్ సర్కిల్ మొబైల్ నెం. 9989993379

DGM(E), ట్రాన్స్‌మిషన్ సర్కిల్ మొబైల్ నెం. 9989999326














